సాక్షి e-paper

Print Email Clip Article Imag

Rate This Article

# చలివేంద్రాలు ప్రారంభం




**చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌బీఐ బజార్‌బ్రాంచ్‌మేనేజర్ శ్రీమన్నారాయణ**

రేపల్లె, న్యూస్‌లైన్: వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని ఎస్‌బీఐ బజార్ బ్రాంచి మేనేజర్ శ్రీమన్నారాయణ తెలిపారు. మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని పాత స్టేట్‌బ్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో ప్రజల దాహార్తి కొంతైనా తీర్చేందుకు ఎంసీఏ చలివేంద్రాన్ని ఏర్పాటుచేయటం అభినందనీయమన్నారు. ఎంసీఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ వేజళ్ల ప్రకాశరావు, డాక్టర్ కె.వాసుదేవరావు, డాక్టర్ సుబ్బారావు, కన్నెగంటి రమేష్, రత్నాకరబాబు, జి.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**మథర్‌థెరిస్సా మహిళా యూనెస్కోక్లబ్ ఆధ్వర్యంలో...**

మదర్‌థెరిస్సా మహిళా యూనెస్కోక్లబ్ ఆధ్వర్యంలో మల్లెల బలరామకృష్ణ జ్ఞాపకార్థం రింగురోడ్డు సెంటర్‌లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రయాణికులు, ప్రజలతో రద్దీగా ఉండే రింగురోడ్డు సెంటర్‌లో చలివేంద్రం ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వేసవి మొత్తం చలివేంద్రం కొనసాగించి ప్రజల దాహార్తి తీర్చాలని కోరారు. కార్యక్రమంలో మదర్‌థెరిస్సా మహిళా యూనెస్కోక్లబ్ అధ్యక్షురాలు దాసరి ఝాన్సీలక్ష్మి, మాజీ వైస్ చైర్మన్ టీకేవీ గుప్తా, విజయభారతి, పి.భవాని, లక్ష్మి, దాసరి స్వతంత్రప్రసాద్, కె.వాసు, ఎంఆర్‌రావు, బి.కొండలు, చినవీరాబ్బాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.